క్లుప్తంగా

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

జరుగుమల్లి: మండల పరిధిలోని పాలేటిపాడు సచివాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం 9 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.జలజాక్షి తెలిపారు. వైద్య శిబిరంలో స్పెషలిస్టు వైద్యులతోపాటు నేత్ర వైద్యులు పాల్గొంటారని, ఉచిత వైద్య శిబిరాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సూచించారు.

వెలిగండ్ల: మండలంలోని ఇమ్మడిచెరువు గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ టి. సుకుమార్ తెలిపారు. ఈ శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కనిగిరి సీఐగా దాసరి వెంకటేశ్వరరావు


దాసరి వెంకటేశ్వరరావు, సీఐ

కనిగిరి రూరల్: కనిగిరి నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా దాసరి వెంకటేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా పనిచేసి శివ రామకృష్ణారెడ్డి అద్దంకి రూరల్ సీఐగా బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ దాసరి వెంకటేశ్వరరావును సర్కిల్ పరిధిలోని ఎస్సైలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ దాసరి వెంకటేశ్వరరావు విలేకర్లతో మాట్లాడుతూ త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలు శాంతియుతమైన వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గత ఎన్నికల సందర్భంగా కేసులు నమోదైనవారిపై, రౌడీ షీటర్లుగా ఉన్న వారిపై నిఘా పెడతామన్నారు.

80 శాతం పింఛన్ కానుక పంపిణీ

హనుమంతునిపాడు: వైఎస్సార్ పింఛన్ కానుక సొమ్ము గురువారం 80 శాతం లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందచేసినట్లు ఎంపీడీఓ కె.లలిత తెలిపారు. మండలంలో వివిధ కేటగిరీలకు చెందిన పింఛను దారులు 3949 మంది ఉండగా వారిలో గ్రామ పంచాయతీ వలంటీర్లు మొదటి రోజు 80 శాతం పింపిణీ చేసినట్లు తెలిపారు.

సీపీఎం విరాళాల సేకరణ


విరాళాలు సేకరిస్తున్న నాయకులు

పామూరు: మండల కేంద్రమైన పామూరు డీపీ పాలెంలో సీపీఎం పశ్చిమ ప్రకాశం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ సీపీఎం పేరుతో ప్రజా ఉద్యమాల కోసం విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. హనీఫ్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా విరాళాల సేకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. సీపీఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి, షేక్.ఖాసీంసాహెబ్, సీహెచ్ వెంకటేశ్వర్లు, బీవీ నారాయణ, రమీజ్, శ్రీను, బి.నాగేశ్వరరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు స్వామి వివేకానంద జయంతి

గిద్దలూరు రూరల్: పట్టణంలోని రామకృష్ణ ధ్యాన మందిరం ఆవరణలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించనున్నట్లు రామకృష్ణ భక్త బృందం కార్యదర్శి పి.హనుమంతారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వెల్లుపల్లె శ్రీరామకృష్ణ ధ్యాన మందిరంలో స్వామి వివేకానంద జయంతి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కాశిరెడ్డి తెలిపారు.

రక్తహీనత నివారణకు మాత్రల పంపిణీ

వెలుగువారిపాలెం (ముండ్లమూరు): విద్యార్థుల్లో రక్తహీనతను నివారించి ఆరోగ్యవంత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతి గురువారం విద్యార్థులకు ఐరన్ ఫోలిక్ మాత్రలు అందిస్తోందని ప్రధానోపాధ్యాయుడు పోలంరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల (ఏఏ)లో గురువారం విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో మాత్రలు పంపిణీ చేశారు. ఆశ కార్యకర్త అంజమ్మ పాల్గొన్నారు.

13 మందికి కంటి శస్త్ర చికిత్సలు

పెద్దదోర్నాల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 13 మందికి శస్త్ర చికిత్సలు చేయాలని వైద్యులు నిర్ధారించారు. రోగులను గుంటూరు జిల్లా పెదకాకాని శంకరా కంటి వైద్యశాలకు తరలించారు. శస్త్ర చికిత్స చేయడంతో పాటు వారికి అవసరమైన కళ్లజోళ్లను సైతం అందజేయనున్నట్లు అప్తమాలిక్ అసిస్టెంట్ కవిత పేర్కొన్నారు. డాక్టర్ మెర్సీ ప్రియాంక, ఆరోగ్యమిత్ర మందగిరి చంద్రశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్ సూర్యనారాయణ, ఏఎన్ఎం నాగలక్ష్మి, ఆశ వర్కర్ మేరమ్మ, కాశింబీ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ రాజ్యం

- పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్
- వైఎస్సార్ సీపీలో 53 కుటుంబాలు చేరిక


డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరుతున్న టీడీపీ నాయకులు

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమవుతోందని.. వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. పట్టణంలో సన్నపురెడ్డి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో 35 కుటుంబాలు, దిరిశవంచ పంచాయతీలో 18 కుటుంబాల వారు గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరిని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. అర్హతే ప్రమాణికంగా జల్లెడ పట్టి మరీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని కొనియాడారు. సచివాలయ వ్యవస్థతో దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్ నిలిచారని కొనియాడారు. టీడీపీ పాలనలో దోచుకో.. దాచుకో... పంచుకో.. తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి (బన్నీ), జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్ మాణిక్యరావు, కటికల వెంకటరత్నం, మూలె గోపాల్‌రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సిద్దారెడ్డి, ముద్దా బాబు ఉన్నారు.

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పట్టణంలోని పలువురు ప్రముఖులను, నాయకులను గురువారం కలిశారు. పట్టణంలోని ఏఎల్ఎస్ఎం అగ్రికల్చర్ కాలేజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఆవుల తిరుపతిరెడ్డిని పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ కలిసి మద్దతు కోరారు. జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చింతం శ్రీనివాసులు యాదవ్, సర్పంచ్‌లు వెంకటేశ్వర రెడ్డి, కటికల వెంకట రత్నం, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, నర్సారెడ్డి, కౌన్సిలర్ దేవరాజ్, మూలే గోపాల్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సంగటి మహేంద్రారెడ్డి, తడికమళ్ల వెంకటేశ్వర్లు, శేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీనాయకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి

పీసీపల్లి: మండల పరిధిలోని నేరేడుపల్లి ఇటీవల మరణించిన మాజీ సర్పంచ్ బోడె మూగిరెడ్డికి కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మూగిరెడ్డి కుటుంబ సభ్యులకు తనప్రగాఢ సానుభూతి తెలిపి మరణానికి గల కారణాలను అడిగితెలుసుకొన్నారు. ఏ అవసరమొచ్చినా తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు. అనంతరం స్థానిక కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. దద్దాల వెంట గోపవరపు బొర్రారెడ్డి, సొసైటీ పోలు జయరామిరెడ్డి, యర్రంమోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, నర్సారెడ్డి, కోటిరెడ్డి, కొండారెడ్డి, ఓకే రెడ్డి తదితరులున్నారు.

పామూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు సమష్టిగా ముందుకు సాగాలని సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండల కేంద్రమైన పామూరులో సోమవారం రాత్రి ఆయన పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్‌బాషా పలువురు నాయకులతో కలిశారు. సిద్దమూర్తి నారాయణ రెడ్డి, కనిగిరి జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకులు కల్లూరి రామిరెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ మలినేని శ్రీను, మూలె గోపాల్‌రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, కె.వెంకటరత్నం, ఇర్రిక్రిష్ణారెడ్డి, శ్యామల మాల్యాద్రిరెడ్డి, బ్రహ్మారెడ్డి, సిద్దారెడ్డి పాల్గొన్నారు.


మూగిరెడ్డికి నివాళులర్పిస్తున్న దద్దాల


ఆవుల తిరుపతిరెడ్డిని సన్మానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్


పామూరు: నాయకులతో చర్చిస్తున్న నారాయణ యాదవ్

కమిషనర్‌ను కలిసిన ప్రజా సంఘాల నాయకులు


కమిషనర్‌కు అభినందనలు తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

కందుకూరు: కందుకూరు మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కేవీ కృష్ణారెడ్డిని గురువారం పలు ప్రజా సంఘాల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ కందుకూరు పట్టణ అభివృద్ధికి ప్రజా సంఘాల సహకారం ఉండాలని కోరారు. జేసీఎస్ కోఆర్డినేటర్, న్యాయవాది ముప్పవరపు కిశోర్ మాట్లాడుతూ అధికారుల సహకారం వల్లనే ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని కందుకూరు పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. నిధులను తీసుకురావడంలో ఎమ్మెల్యే కృషి అభినందనీయమని చెప్పారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ వ్యక్తిత్వం గురించి తెలిపే శీల శిఖరం పుస్తకాన్ని కమిషనర్‌కు బహూకరించారు. ఏపీడీ మాజీ అధ్యక్షుడు గేరా చిరంజీవి, ధమ్మ చక్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఉపాసకులు గాండ్ల హరిప్రసాద్‌బోది తదితరులున్నారు.

దశలవారీగా అభివృద్ధి


వార్డులో పర్యటిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: దశలవారీగా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 8వ వార్డులో గురువారం చైర్మన్ గఫార్ పర్యటించారు. నీటి వసతి, డ్రైనేజీ, పారిశుద్ధ్యంపై తక్షణ చర్యలకు అధికారులను ఆదేశించారు. ఏఈ కోటేశ్వరరావు, శానిటరీ సెక్రటరీ లోకేష్, కౌన్సిలర్లు ఖాశింసా, షఫీ ఆజాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి


యూనిఫాంతో విద్యార్థులు, దాత, ఉపాధ్యాయులు

సీఎస్‌పురం (పామూరు): విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల హెచ్‌ఎం యం.కుమారి అన్నారు. మండలంలోని సి.నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన దాత హస్తి వీరాంజనేయులు తన సొంతనిధులతో సమకూర్చిన 22 జతల క్రీడాదుస్తులను అందజేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ నాయబ్ రసూల్, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనిగిరి కమిషనర్ బదిలీ

కనిగిరి రూరల్: కనిగిరి మున్సిపాలిటీ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు బదిలీ అయ్యారు. ఈయనను దాచేపల్లి నగరపంచాయతీకి కమిషనర్‌గా నియమించారు. పొద్దుటూరు మున్సిపల్ రెవిన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కె. డానియేల్ జోసఫ్‌ను కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. గతంలో ఈయన పొదిలి నగర పంచాయతి కమిషనర్‌గా పనిచేశారు. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేసింది.

అంగన్‌వాడీ నియామక పత్రాల అందజేత


ఉలవపాడులో నియామక పత్రాలు అందిస్తున్న ఎంపీపీ, సీడీపీఓ

ఉలవపాడు: అంగన్‌వాడీ కేంద్రాల్లో వర్కర్, హెల్పర్ పోస్టులకు ఎంపికైన వారికి గురువారం నియామక పత్రాలు అందించారు. ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని లింగసముద్రం మండలం చినపవని అంగన్‌వాడీ వర్కర్ పోస్టుకు, గంగపాలెం హెల్పర్, ఉలవపాడు హెల్పర్ పోస్టులకు ఎంపికైన వారికి స్థానిక సీడీపీఓ కార్యాలయంలో ఎంపీపీ వాయల మస్తానమ్మ చేతుల మీదుగా ఈ పత్రాలను అందించారు. సీడీపీఓ విజయకుమారి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

కందుకూరు డీఎస్పీగా శ్రీనివాసరావు

కందుకూరు: ఎన్నికల నేపథ్యంలో డీఎస్పీల బదిలీల్లో భాగంగా కందుకూరు పోలీస్ సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా ప్రస్తుతం నంద్యాల సీసీఎస్ డీఎస్పీగా పనిచేస్తున్న శ్రీనివాసరావును నియమించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న డీఎస్పీ రామచంద్రను ఒంగోలు స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు. డీఎస్పీగా నియమితులైన శ్రీనివాసరావు త్వరలో బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

మూడు రోజులపాటు ఉపాధ్యాయులకు శిక్షణ

ఉలవపాడు: మండల పరిధిలోని హైస్కూల్, యూపీ స్కూల్ ఉపాధ్యాయులకు 2,3,5 తేదీల్లో మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని కందుకూరు బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఎంఈఓ ప్రసాదరావు గురువారం తెలిపారు. 2న గణిత ఉపాధ్యాయులు, 3న ఫిజిక్స్ ఉపాధ్యాయులు, 5న బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు ఈ శిక్షణ జరుగుతుందన్నారు.

వృద్ధులకు పింఛన్లు పంపిణీ


వృద్ధులకు పింఛను నగదు అందజేస్తున్న సత్యన్నారాయణ

సింగరాయకొండ(టంగుటూరు): సింగరాయకొండ మండల కేంద్రంలోని షిర్డీ సాయి మందిర్‌లో గురువారం 50 మంది వృద్ధులకు 200 రూపాయల చొప్పున పింఛను పంపిణీ చేసినట్లు ఆలయ నిర్వాహకులు కొల్లూరి సత్యన్నారాయణ తెలిపారు. ప్రతి నెలా పేదలకు దాతల సహకారంతో పింఛను అందజేస్తున్నామని, సేవే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

41 మద్యం సీసాలు స్వాధీనం


గుడ్లూరు పీఎస్‌లో పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

గుడ్లూరు: అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలను గుడ్లూరు, తెట్టు గ్రామాల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ సుబ్బారావు తెలిపిన వివరాలు ప్రకారం ఉలవపాడు మండలం బద్దిపూడి గ్రామానికి చెందిన విష్ణు బుధవారం రాత్రి గుడ్లూరు మద్యం దుకాణంలో అక్రమంగా మద్యం సీసాలను కొనుగోలు చేసి తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న సీఐ సుబ్బారావు తన సిబ్బందితో సినిమాహాలు సెంటర్‌లో విష్ణును అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 19 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే తెట్టు గ్రామంలో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 22 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ గురువారం తెలిపారు.

విద్యార్థుల సామర్థ్యం పరీక్షించాలి

లింగసముద్రం: ఉపాధ్యాయులు, విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించాలని ఎంఈఓ రవికుమార్ చెప్పారు. గురువారం పెంట్రాలలోని ఎంపీయూపీ పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం రుచిగా, శుచిగా ఉండేలా చూడాలని హెచ్‌ఎం శ్రీనివాసరావుకి సూచించారు.

అధికారుల పర్యవేక్షణ లోపం

కందుకూరు రూరల్: మండలంలోని 19 పంచాయతీల్లో 2022–2023 ఆర్థిక సంవత్సరానికి ఎన్ఆర్ఈజీఎస్ కింద చేసిన పనులపై సోషల్ ఆడిట్ ప్రజావేదిక గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా డ్వామా పీడీ డి.వెంకట్రావు హాజరయ్యారు. పలుకూరు గ్రామంలోని చెరువులో ఉపాధి పనులు చేసినప్పటికీ చేయనట్లు ఆడిట్ చూపిస్తున్నారని దానికి తగిన ఆధారాలు చూపించకలేకపోవడంపై ఎన్ఆర్ఈజీఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ లోపించినట్లు కనిపిస్తోందన్నారు. ఎక్కువగా మస్టర్లలో కొట్టివేతలు, పనులు వద్ద నేమ్ బోర్డులు లేవన్నారు. వలంటీర్లకు వారానికి మూడు రోజులే ఉపాధి పని చేసేందుకు అవకాశం ఉన్నందున వారికి ఎక్కువ రోజుల పని చేయడం వల్ల ఆ కూలీ నగదును రికవరీ పెట్టారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కలు ఎక్కువ శాతం చనిపోయినట్లు గుర్తించారు. మస్టర్ల కొట్టివేత, కొలతల్లో తేడాలు రావడం వల్ల సంబంధిత బాధ్యత అధికారికి రికవరీ చెల్లించాలని నివేదించారు. మండలంలో మొత్తం రూ. 1,27,418 రికవరీ చూపించారు. డీపీఓ సురేష్ బాబు, ఇన్‌చార్జ్ ఏపీడీ మృదుల, అంబుడ్స్‌మెన్ వెంకటరెడ్డి, ఎస్ఆర్‌పీ వెంకయ్య, ఏపీఓ ఎల్.సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

65 మందికి వైద్య సేవలు

హనుమంతునిపాడు: మండల పరిధి దాసళ్లపల్లిలో గురువారం నిర్వహించిన వైద్య క్యాంపులో 65 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సందీప్ మాట్లాడుతూ దాసళ్లపల్లి పంచాయతీలో ఇంటింటికీ ఫ్యామిలీ వైద్య క్యాంపు నిర్వహించారు. షుగరు, బీపీ, దగ్గు, జలుబు, జ్వరం పరీక్షలు, గర్భిణులకు, బాలింతలకు రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.


వెలిగండ్లలో జెడ్పీటీసీ గుంటక, మాజీ జెడ్పీటీసీ రామన, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి

దద్దాల నారాయణ యాదవ్‌కు స్వాగతం పలకాలి

- నేడు వైఎస్సార్‌సీపీ మండల సమావేశం

వెలిగండ్ల: కనిగిరి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిగా మండల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న దద్దాల నారాయణ యాదవ్‌కు ఘనంగా స్వాగతం కలపాలి జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ జెడ్పీటీసీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డిలు పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో గురువారం వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 175 సీట్లకు 175 సీట్లు వైఎస్సార్ సీపీ కైవశం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో సువర్ణపాలన చేస్తున్నారన్నారు. దద్దాల నారాయణయాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలుపించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు వెలిగండ్లలో వైఎస్సార్‌సీపీ మండల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. మండల జేసీఎస్ కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, సింగిల్‌విండో చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, కొట్టాలపల్లి, వెలిగండ్ల, రామలింగాపురం సర్పంచులు రామన భాస్కర్‌రెడ్డి, తాతపూడి సురేష్, గజ్జల నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు యెలికె రమణయ్య, వై. నాగూర్ యాదవ్, టి. దేవసహాయం, మేడం ఆదిరెడ్డి, కేలం అంకిరెడ్డి, బొబ్బా వెంకటరెడ్డి, కేలం శేఖర్, కె. వెంకట్రామయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్ కోసం డిజిటల్ విద్య


ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం, పీఎంసీ చైర్మన్, నేతలు

పామూరు: విద్యావ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న పోటీతత్వం, ఆధునిక పరిజ్ఞానంతో ఉజ్వల భవిష్యత్ పొందేందుకే ప్రభుత్వం డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తోందని ఇందులో భాగంగా ట్యాబ్‌లను అందజేస్తోందని పామూరు జీహెచ్ఎస్ హెచ్‌ఎం ఎ.రామస్వామి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పీఎంసీ చైర్మన్ ఓగూరి తులసి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాలలోని 186 మంది 8వ తరగతి విద్యార్థులకు రూ.7.50 లక్షల విలువచేసే వివిధ సబ్జెక్టులతో కూడిన బైజ్యూస్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. పీఎంసీ చైర్మన్ ఓగూరి తులసి, మత్స్యకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బెస్త సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఓగూరి ఏడుకొండలు, ఉపాధ్యాయులు వేణుగోపాలరావు, భోగేశ్వరరావు, సుధాకర్ పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి జగనన్న కృషి


పైరెడ్డిపాలెంలో భూహక్కు పట్టా అందజేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ

పొన్నలూరు: రాష్ట్రంలోని దళితుల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు పేర్కొన్నారు. మండలంలోని పైరెడ్డిపాలెం గ్రామంలో 38 మంది దళిత రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన భూహక్కు పట్టాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో భూమి కొనుగోలు పథకం ద్వారా దళితులకు భూపంపిణీ చేశారన్నారు. అయితే భూములు పొందిన దళితులకు పట్టాలు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. వీరి కష్టాలను గుర్తించిన ప్రభుత్వం జగనన్న దళిత సంపూర్ణ భూహక్కు పథకం ద్వారా శాశ్వత భూహక్కు పట్టాలు అందజేసిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, కర్నా మస్తాన్‌రెడ్డి, ముత్తంగి మహేష్, రైతులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓలు


కొండపి ఎంపీడీఓ నాగమణి


సింగరాయకొండ ఎంపీడీఓ నాగేష్‌కుమారి


టంగుటూరు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీఓ మహేష్ బాబు

టంగుటూరు: కొండపి ఎంపీడీఓగా పి.నాగమణి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నేపథ్యంలో ఆమె నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నుంచి బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీఓ రమణమూర్తి గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు.

సింగరాయకొండ(టంగుటూరు): సింగరాయకొండ ఎంపీడీఓగా టి.నాగేష్‌కుమారి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నేపథ్యంలో ఆమె నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం నుంచి బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న షేక్‌జమీఉల్లా నెల్లూరు జిల్లా బోగోలు మండలానికి బదిలీపై వెళ్లారు.

టంగుటూరు: టంగుటూరు ఎంపీడీఓగా పాతూరు సుబ్రహ్మణ్యం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం నుంచి బదిలీపై వచ్చారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

కనిగిరి ఎంపీడీఓగా మహేష్ బాబు

కనిగిరి రూరల్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి. మహేష్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన జేవీబీ మల్లికార్జునరావు బాపట్ల జిల్లా భట్టిప్రోలుకు బదిలీపై వెళ్లారు. మహేష్ బాబు గుంటూరు జిల్లా క్రోసూరు నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు.